
# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 20 జనవరి 2023




SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 20 జనవరి 2023




## జనసేనతో నా ప్రయాణం ...



**"జనసేనతో నా ప్రయాణం" ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...! మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!**

**ఆధ్యాత్మిక సత్సంగాలతో నిరంతరం విరాజిల్లుతూ ఎంతో ప్రకృతి రమణీయమైన ఆహ్లాద ప్రదేశం మరియు కళాప్రోత్సాహనికి పుట్టినిల్లుగా ఉంటూ దక్షిణ కాశీగా , దత్త క్షేత్రంగా పేరొందిన మహా పుణ్యక్షేత్రము అయిన పిఠాపురం యందు జనసేవకుడు వృత్తి రీత్యా డాక్టరుగా ఎన్నో సేవలను అందిస్తూ ముఖ్యంగా కరోనా సమయంలో ఎందరి జీవితాల్లోనో వెలుగుల్ని నింపి ప్రజా సేవే ప్రవృత్తిగా మలుచుకుంటూ జనసైనికుడై నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అశేషంగా పర్యటిస్తూ ఆపదలో ఉన్న అన్నకు తమ్ముడిగా, అగ్నిప్రమాదానికి ఆహుతైన ఇంటికి కుటుంబ పెద్దగా అండగా నిలుస్తూ, సరణాదులుగా ఉండే వృద్ధులకు కొడుకుగా , దీర్ఘకాలిక సమస్యలతో సతమతమయ్యే ఎందరో తల్లులకు కొడుకుగా, సోదరుడిగా ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో మరెన్నో విధాలుగా అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ, తన రాకతో పిఠాపురం జనసేనలోనే ఒక నూతన ఉత్తేజాన్ని సృష్టించి జనసేన డాక్టరుబాబుగా నియోజకవర్గ ప్రజల మన్నెలు పొందుతున్న జనసేన నాయకులు శ్రీ విష్ణు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత శ్రీ డాక్టర్ పిల్లా శ్రీధర్ గారితో జనసేనతో నా ప్రయాణం మొదలుపెడదాం రండి..!**

**శతఘ్నిన్యూస్:** నమస్కారం శ్రీధర్ గారు..! పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపద్యం గురించి చెప్పండి?

**డాక్టర్ పిల్లా శ్రీధర్ :** హాయ్ అండి! ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. నా పేరు డా.శ్రీధర్ పిల్లా ఎం.డి షుగర్ స్పెషలిస్ట్. నేను చాలా సాధారణమైన మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చాను. నా తండ్రి ఒక రైతు, తల్లి గృహిణి, భార్య శ్రీమతి Dr రత్న దీపిక డెంటిస్ట్, మా అన్నయ్య, వదిన హాస్పిటల్ ని చూసుకుంటారు. వారికి ఇద్దరు పిల్లలు. మా స్వగ్రామం కందరాడ. నేను నా ఎంబీబీఎస్ వైజాగ్ ఆంధ్రా యూనివరసిటీలో చేశాను. ఇప్పటికీ ఎప్పటికీ చెప్పుకోవడానికి గర్విస్తూ ఉంటాను నేను చదివిన ప్రతీ అక్షరం నా తల్లదండ్రుల కష్టం నుంచి వెలువడినవే వారికి నేను సదా రుణగ్రస్తుడ్ని...వారి కష్టమే నేడు నేను ఒక మంచి మనసు కలిగిన డాక్టర్ గా నిలిబెట్టడానికి కారణం.నేను ఏమి చేసిన నా ప్రతీ పనిలో నాకు తోడుగా ఉండే నా ఫ్యామిలీ నా భార్య ఎంత చదువుకున్న, ఎంత భాగ్యవంతురాలైన ఎక్కడ తగ్గాలో తెలిసిన మంచి కంపెనియన్, మాకు ఒక బాబు.ఇంకా మా అన్నయ్య పిల్లా శివ శంకర్ తనూ, నేను ఎప్పటికీ ఒక్కరమే !! మా చెల్లి, బావగారు వాళ్ళకి ఇద్దరు పిల్లలు.., డాక్టర్ అయినా నేను ఒక రైతు బిడ్డగానే గర్విస్తూ ఉంటాను.ఇంకా ఉన్నారు ఫ్యామిలీ నా ఊరంతా నా ఫ్యామిలీనే !!




**శతఘ్నిన్యూస్:** అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?

**డాక్టర్ శ్రీధర్ :** స్వతహాగా చిరంజీవి గారు అంటే ఎనలేని ప్రేమ ఆయన మీద ప్రేమతో నాడు ప్రజారాజ్యం పెట్టినప్పుడూ వైజాగ్ ఆంధ్రా యూనివరసిటీ కాలేజ్ లో స్టూడెంట్ లెవెల్ క్యాంపెయిన్స్ పెట్టడం ఆ తర్వాత ఆయన పార్టీని విలీనం చేసేటప్పుటికి నా ఎంబీబీఎస్ చదువు పట్ల పూర్తిగా దృష్టి సారించడం ఆ తర్వాత మా అన్నయ రాజకీయ ప్రవేశం చేయడం ఇంటికి వెళ్ళినప్పుడు అప్పుడప్పుడు నియోజకవర్గ రాజకీయవార్తలు వినడం ఆ తర్వాత ప్రాక్టీస్ అయిపోయాక హాస్పిటల్ లో వర్క్ చేయడం, పెళ్లి, ఆ తర్వాత మావయ్య గారు వాళ్ళది కూడా రాజకీయ వాతావరణమే కాబట్టి ఆ పరిణామాలు రిత్యా బహుశా నేను అనుకోకుండా రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టుండొచ్చు అనిపిస్తుంది మీతో ఇప్పుడు మాట్లాతుంటే.. ఈ టైంలో రావడానికి అయితే కళ్యాణ్ గారే కచ్చితంగా...ఆయనే స్ఫూర్తి!! ఆయన తన సుఖవంతమైన జీవితాన్ని వొదులుకుని మనలాంటి సాధారణమైన వారికోసం, అట్టడుగున నలిగిపోయే బలహీనవర్గాల కోసం, ముఖ్యంగా యువత కోసం వచ్చినప్పుడు మేము ఆయన అంత చేయలేకపోయిన మధ్యతరగతి వాళ్ళం మన నియోజకవర్గం పరిధిలో మనము మన టైం ని కేటాయించాలని ఉద్దేశించి, తెలుసు నిర్ణయం తీసుకున్నప్పుడు కచ్చితంగా ఎన్నో ఆటుపోట్లను తట్టుకోవాలని హాస్పిటల్ ను ఇబ్బంది పెడతారని అయినప్పటికీ కళ్యాణ్ గారు ఇచ్చిన స్ఫూర్తితో పార్టీ నియోజకవర్గంలో బలహీనమౌతుంది అనే దశలో డాక్టర్ లాంటివారు జాయిన్ అయ్యారు అంటే అది పార్టీకి ఎంతో ఉపయోగపడుతుంది అని ఆలోచించి ఇలా ఈ రాజకీయాల్లోకి రావడానికి కారణంగా మారాయి...



**శతఘ్నిన్యూస్:** జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?

**డాక్టర్ శ్రీధర్ :** దానికి మూలాలు చెప్పానుగా ప్రజారాజ్యం మరియు జనసేన పెట్టినప్పుడు నుంచి ఊరిలో జనసేన ఆక్టివ్ గా ఉండేందుకు ఏదోక కార్యక్రమం కోసం కుర్రోళ్ళం అందరం ఫండ్ రైజింగులు చేసేటప్పుడు నేను కూడా ఇస్తూ ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా అయినా భాగస్వామ్యం అవడం ఇంకా ఎక్కువగా అంటే కరోనా సమయంలో కూడా మా వంతు సహకారాన్ని కూడా ఊరంతా మరియు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో కూరగాయలు పంచిపెట్టడం, పంచాయితీ ఎలక్షన్ లు తర్వాత లోకల్ బాడీ ఎలక్షన్స్ అయిన ఎంపీటీసీ ఎలక్షన్ కి సంపూర్ణ మద్దతు ఇచ్చి జనసేన ఎంపీటీసీగా మా పిన్నిగారిని నిలబెట్టి, గెలిపించాము. ఇలా


కొనసాగింపు తదుపరి పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

శుక్రవారం, 20 జనవరి 2023




ప్రయాణాన్ని పరోక్షంగా మొదలుపెట్టి అధికారకంగా మండపేట నందు కౌలు రైతుల భరోసా యాత్ర లో పి ఏ సి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారి సమక్షంలో కౌలు రైతులకు ఒక రైతు బిడ్డగా మా వంతు సహకారంగా 2లక్షల రూపాయల సహాయాన్ని పార్టీకి అందించి ఆ దిశగా మా ప్రయాణాన్ని మొదలుపెట్టాం.అప్పటి నుండి ఇప్పటవరకూ మాకు చేతనైనంత, వైద్యం కోసం వచ్చిన వారికి, మా దరికి వచ్చిన సమస్యలకు అండగా ఉంటూ ఇలా మా ఈ జనసేన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం.

**శతఘ్నిన్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మీకు నచ్చిన అంశాలేమిటి? రీసెంట్ గా కూడా కలిశారు కదా ఏమి అనిపించింది?

**డాక్టర్ శ్రీధర్ :** ఆయన తీసుకునే నిర్ణయాలు, ప్రతీ విషయాన్ని పది రకాలుగా ఆలోచించడం, ఆయన సిద్ధాంతాలు– కులాలను విడగొట్టకుండా మనం అంతా ఒక్కటే అని చాటి చెప్పే సిద్ధాంతం, అంటి కరప్ట్ పర్సన్, రైతులకోసం తన ఆలోచనలు, ఇలా ప్రతీది...అవును కలిశాము. ఇంకా కసిగా పనిచేయ్యాలి అనిపించింది.మనము చెప్పక మునుపే నియోజకవర్గ దీర్ఘకాలిక సమస్యల్ని చాలా స్పష్టంగా చెబుతుంటే ఇదే కదా నాయకుణ్ణి నిజమైన లక్షణం అనిపించింది.చాలా ఆప్యాయంగా ఇంట్లో అన్నయ్యలు అన్నట్లు నాగబాబు గారు కానీవండి, కళ్యాణ్ గారు కానీవండి ఇద్దరూ చాలా చక్కగా మాట్లాడేరు. చాలా సంతోషపడ్డాం..



**శతఘ్నిన్యూస్:** జనసేన పార్టీ సిద్ధాంతాలపై మీ అభిప్రాయం ఏమిటి?

**డాక్టర్ శ్రీధర్ :** ప్రతీ సిద్ధాంతంలో ఒక అర్థం, పరమార్థం ఉన్నాయి. కులాలను, మతాలను కలిపే విధంగా ఉండడం. భాషలను, సంస్కృతులను కాపాడుకునే విధంగా వాటికోసం మొక్కాల్పించడం, చెప్పానుగా మన ప్రాంతాన్ని మర్చిపోకుండా ఉండేందుకు ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, అన్నిటికీ మించి పర్యాయవర్ణాన్ని కాపాడాలని సంకల్పించిన మహా యజ్ఞమే ఈ సిద్ధాంతాలు.

**శతఘ్నిన్యూస్:** పిఠాపురం నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో స్పందన ఎలా ఉంది?

**డాక్టర్ శ్రీధర్ :** స్పందన చాలా బాగుంటుంది, కానీ ఇంకా మనం ఆ స్పందనను ఓట్లు రూపంలో మర్చాల్సింది ఇంకా ఎక్కువ ఉంది. ఎంత జనసేన మీద ఇష్టం ఉన్నా, కొంచెం నాయక్త్వం అనేది లేకపోతే ఎద్దైతే ఈ అభిమానాన్ని కచ్చితంగా ఓట్లుగా అయితే మార్చలేయువశక్తి dము. నాయాక్త్వం అనేది లేనిదే గ్రామాల్లో పటిష్టం చేకూరదు తద్వారా ఇంకా ఎక్కువ శాతం ఓట్లుగా మార్చలేము.

**శతఘ్నిన్యూస్:** పార్టీని ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళేందుకు.. జనసేన తరపున మీరు చేస్తున్న సేవాకార్యక్రమాలను తెలియచేయగలరు?

**డాక్టర్ శ్రీధర్ :** జనసేవ మొదలకుని మరీ ముఖ్యంగా కౌలు రైతుల భరోసా యాత్ర, నియోజకవర్గం అంతా మెడికల్ క్యాంపులు, స్వస్థలం కందరాడ నుంచి అన్నవరం వరకు సుమారు 50కిలోమీటర్లు జనసేన వారాహి బస్ యాత్ర విజయం కావాలని పాదయాత్ర చేయడం, నా సేన కోసం నా వంతు నుంచి నేటి బి.కొత్తూరు కాళ్ళ లోవరాజు సుగర్ పేషంట్ , యువశక్తి కార్యక్రమం వరకు కూడా ప్రతీ కార్యక్రమాన్ని, ప్రతీ సమస్య కోసం గొంతెత్తి జనసేన యొక్క ఉనికిని మేము ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తున్నాం. ఈ జోరును చూసి ఇతర పార్టీల వారు కూడా కొత్తగా మన పార్టీలోకి జాయిన్ అవ్వడం జరుగుతుంది ఇంకా త్వరలోనే వారు కూడా జాయిన్ అవుతారు.దీని కన్నా వేరొక ఉదాహరణ మరొకటి ఉండదేమో.. (నవ్వుతూ)



**శతఘ్నిన్యూస్:** జనసేన తరపున చేసే కార్యక్రమాలకు జనసైనికులు ఏ విధంగా సహకరిస్తారు? మీరు జనసైనికులకు ఏ విధమైన సహాయ సహకారాలు అందిస్తారు?

**డాక్టర్ శ్రీధర్ :** జనసేన అధినేత తలపెట్టే బస్ యాత్ర విజయం చేకూరాలని నడిచిన పాదయాత్రలో అడుగడుగునా జనసైనికుల ఆత్మీయత, అనురాగం మరువలేనిది. నియోజకవర్గంలో కొందరు నుంచి ఇంకా అసమ్మతలు ఉన్నాయి. విధానాలు వేరైనా గమ్యం ఒక్కటే! వాటిని కూడా త్వరలోనే అధిగమించి మన అధినేతను సీఎంగా చూసుకోవాలనే లక్ష్యాన్ని ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యే దిశగా పార్టీ యొక్క ఆదేశానుసారం పనిచేస్తాం. జనసైనికులు ఎప్పుడైనా నన్ను కలవొచ్చు, నా హాస్పిటల్ ను చూసుకుంటూ వారికి ఎప్పుడూ నేను వీలైనంత వరకు అందుబాటులో ఉంటాను.

**శతఘ్నిన్యూస్:** పార్టీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అధినేత తలపెట్టిన “నా సేన కోసం నా వంతు” ను ఏ విధంగా ముందుకు తీసుకువెళ్ళారు ?

**డాక్టర్ శ్రీధర్ :** నా సేన కోసం నా వంతు అనేది చాలా చక్కని కార్యక్రమం. నియోజకవ్గంలోని ఏ ఊరికి ఆ ఊరును స్ప్లిట్ చేసి ఎవరిని ఫోర్స్ చేయకుండా ఎవరూ ఇవ్వగలిగినంత వారు డొనేట్ చేయొచ్చు ఇక్కడ మీ భాగస్వామ్యం ప్రథమం కానీ డబ్బులు కాదు, అలాగే మీరు ఇప్పుడు భాగస్వామ్యం అవ్వడంవలన రేపటి రోజున అధికారంలోకి వచ్చినప్పుడు నేను భాగస్వామ్యం అయ్యాను అని మీ హక్కును ప్రతిగటించుకోవచ్చు అని తెలియపరచడం ద్వారా చాలా బాగా రీచ్ అయ్యింది అందరికీ..




**శతఘ్నిన్యూస్:** పిఠాపురంలో జనసేనను బలోపేతం చేయడానికి ఏ విధంగా ప్రయత్నిస్తున్నారు? జనసేనలోకి ఇతర నాయకులను ఆహ్వానించే ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నారా?

**డాక్టర్ శ్రీధర్ :** చేస్తున్నామండి. ఇతర పార్టీ నాయకులతో మాట్లాడటం జరుగుతుంది. రాజకీయనాయకుడు అంటే డైలీ ప్రజల్లో ఎదోక సందర్భంలో వారికి కనబడుతూ వారికి చేరువలోనే ఉంటున్నారు అనే భావనను తీసుకురావాలి అంతే విధంగా నడుచుకోవాలి.డబ్బులున్న ప్రతీ ఒక్కరూ రాజకీయనాయకుడు అయ్యోలేరు. మేము డైలీ 2 ఊర్లను అలా కవర్ చేయడం జరుగుతుంది. రీసెంట్ గా ఉప్పాడ కొత్తపల్లి నుంచి బి జే పి నాయకులు, పిఠాపురం నుంచి తెలుగు దేశం నాయకులు జాయిన్ మత్స్యకార విభాగ రాష్ట్ర కార్యదర్శి గారి సమక్షంలో జాయిన్ అయ్యారు. నియోజకవర్గంలోని ఇతర వేరే పార్టీ నాయకులు మొగ్గు చూపుతున్నారు కానీ కొంచెం ఇంకా భయపడుతున్నారు తోందరిలోనే వారు కూడా పార్టీలోకి వస్తారు.

**శతఘ్నిన్యూస్:** వృత్తిరీత్యా డాక్టర్, ప్రవృత్తిగా పొలిటీషియన్ అయ్యారు ఇప్పుడు మరి మీ టైమింగ్స్ ను ఎలా మేనేజ్ చేస్తున్నారు ?

**డాక్టర్ శ్రీధర్ :** Basical గా Doctor మంచి పొలిటీషియన్ అవుతారు.ఓపిక అనేది చాలా ఎక్కువ ఉంటుంది.ఎక్కడకి ఎవరి దగ్గరకి వెళ్లిన కూడా కొనసాగింపు తదుపరి పేజీలో...






వాళ్ళ సమస్యలు వినడానికి కానీ చాలా ఓపిగ్గా వినొచ్చు.పరిష్కారం కూడా చాలా ఈజీగా చేసే నైపుణ్యం ఉంటుంది. As a patient గా ఒక patient బాధను విన్నప్పుడే Doctor గా వారికి సరైన వైద్యాన్ని అందించగలం. అలాగే బేసిక్ గా ఉన్న ఈ క్వాలిటీనీ other systems కి కూడా హెల్ప్ చేయగలిగితే ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది.వినడం అనేది మనకి దేవుడు ఇచ్చిన గొప్ప గుణం.దానితో పాటు వర్క్ విషయంలో మార్నింగ్ అంతా ఒపిడి చూసుకుంటాను.మధ్యానం నుంచి పార్టీ ఆక్టివిటీస్ ను చూసుకుంటూ ఉంటాను.కొన్ని అపోయిన్మెనట్స్ రాలేనివి ఉంటే మేనేజ్ చేసి వాళ్ళకి వీలైన విధంగా మా హాస్పిటల్ multi-speciality కాబట్టి మా హాస్పిటల్ డాక్టర్స్ అలాగే వేరే డాక్టర్స్ తో ఫిక్స్ చేసి ఉంచడం జరుగుతుంది. ఈ విషయంలో సహాయపడుతూ ఉన్న ప్రతీ ఒక్క డాక్టర్లకు, స్టాఫ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పుకోవాలి.

**శతఘ్నిన్యూస్:** జనసేనాని తలపెట్టినటువంటి కౌలు రైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?

**డాక్టర్ శ్రీధర్ :** చాలా బెస్ట్ ప్రోగ్రాం అని చెప్పొచ్చు. రైతును ఎప్పుడైతే బాగా చూసుకుంటామో అప్పుడు భూమి సుస్థిరమవుతుంది. ఒక కౌలు రైతు తను ఆత్మాభిమానంతో వేరొక పని చేసుకోలేక వేరొకరి భూమిని సాగు చేసుకుంటూ దానిలోనే పంట వచ్చినా , నష్టం వచ్చినా దానిమీదే ఆధారపడి ఉండడం చేత ఆత్మహత్యలు చోటుచేసుకోవడం జరుగుతున్నాయి.అటువంటి కౌలురైతుల గోడును మనసుతో ఆలోచించి వారికి అండగా నిలిచిన కళ్యాణ్ గారి మీద నాకు ఇంకా గౌరవం పెరిగింది అందుకనే దానికి ఆకర్షితుడునై వెంటనే డొనేట్ చేయడం జరిగింది..ఇంకా అవకాశం కుదిరిన ప్రతీసారి చేస్తూనే ఉంటాను. రైతు అన్నవారికి ఎప్పుడూ నేను తోడుగా ఉంటాను ఎందుకంటే మా నాన్నగారు కూడా ఒక రైతే కాబట్టి.




**శతఘ్నిన్యూస్:** దేశంలోనే ఏ పార్టీ కూడా చేయనటువంటి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంపై మీ అభిప్రాయం?

**డాక్టర్ శ్రీధర్ :** క్రియాశీలక సభ్యత్వాలు చేయడమే కాదు వాటికి సరైన ఫాలో అప్ ను చేసి ఉన్నట్లయితే అవి ఇంకా మెరుగుపడతాయి. ఎంతోమంది హాస్పిటల్ కి వస్తారు లేక అడుగుతుంటారు ఈజీ ప్రోసెస్ గురించి సరిగా అవ్వడం లేదని, అలాగే వాళ్ళకి కొన్ని రైట్స్ ను ఇస్తూ పార్టీ బలోపేతానికి ఇంకొంచెం సపోర్ట్ నీ అందిస్తే ఇంకా బాగుంటుంది అని నా అభిప్రాయం.



**శతఘ్నిన్యూస్:** జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతవరకు మేలు జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు?

**డాక్టర్ శ్రీధర్ :** ప్రజల సమస్యలు మనం వినాలి.వాటికి పరిష్కార దిశగా ఆలోచించడం మరియు వాటిని ఉన్న ఈ ప్రభుత్వానికి తెలియపరచి సమస్యను తొలగించేలా చూసి లేని పక్షంలో మన ప్రభుత్వం వచ్చాక ఏ విధంగా సమాధానం ఇవ్వగలం అనే అంశాలకు జనవాణి కార్యక్రమం చాలా ఉపయోగపడుతుంది.ఆయనే ప్రత్యేకంగా అర్జీలను తీసుకొవడం అనేది చాలా ఉపయోగపడుతుంది.




**శతఘ్నిన్యూస్:** మీ నియోజకవర్గంలో ప్రధానంగా ఉన్న సమస్యలు ఏమిటి? వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఏ విధంగా తీసుకురానున్నారు?

**డాక్టర్ శ్రీధర్ :** నియోజకవర్గంలో గత కొంతకాలంగా పర్యటిస్తూ ఉన్నాం.ఉప్పాడ లో చూసుకుంటే వాళ్ళు చెప్పే సమస్యలు వర్ణానితం. చిన్న చిన్న బోట్స్ కి డీసెల్ ఇవ్వలేకపోవడం. సగం కన్స్ట్రక్షన్ చేసి వదిలేయడం వల్ల బోట్స్ క్రష్ అవ్వడం, కొన్ని కంపెనీలు పెట్టడం , అవి waste సముద్రంలోకి పంపడం వల్ల సముద్రంలోని చేపలు ఎఫెక్ట్ అవ్వడం తద్వారా చేపలు అంతరించడం, లేక వేటకు పడకపోవడం , అలాగే పిఠాపురం నందు పందుల స్వయంవిహారం గురించి మున్సిపాలిటీ వారికి వినతిపత్రం అందించడం, పిఠాపురం నుంచి సామల్కోట కు వెళ్ళే బ్రిడ్జి సమస్య 3 సంవత్సరాలైనా దాన్ని పరిష్కరించలేరు.ఇంకా ఎన్నో అస్సలు ఈ ప్రభుత్వం పేదవాడిని ఇంకా పేదవాడిగా ఉంచడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు వ్యవహరిస్తూ ఉంటుంది ఇలాంటి మొండి వైఖరి గల ప్రభుత్వాన్ని అవసరమైన ప్రతీ సారి మా గళాన్ని రైతుల పక్షాన, రోడ్ల కోసం , నిరుపేదల ఇళ్ళ స్థలాల కోసం, ముఖ్యంగా మత్స్యకార సోదరుల సమస్యల కోసం ప్రతీ విషయంపై ప్రభుత్వం వారికి జనసేన తరుపున రిప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది..మీడియా వారి సహకారంతో కూడా వీటన్నిటినీ అందరికీ చెరవేస్తున్నాము..వారికి ప్రభుత్వం వారు అడిగిన నిర్ణీత సమయం బట్టి వారికి గడువు ఇవ్వడం జరిగింది. తదుపరి కార్యాచరణలు కూడా త్వరలోనే మరలా చేపట్టి వాటికి పరిష్కారదిశగా వెళ్లేందుకు ముందుకుసాగుతాం.




**శతఘ్నిన్యూస్:** మీ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

**డాక్టర్ శ్రీధర్ :** అవకాశం ఉన్నప్పుడల్లా అందర్ని కలుసుకుంటూ, మన పార్టీ మరియు ఇతర పార్టీ వారిని కలవడం, అందరికీ సహాయం చేయడం, పార్టీని , బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సేవ చేసుకుంటూ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్తూ ఉండడం అలాగే ఎలక్షన్ టైం కి పొలిటికల్ గా కూడా బైక్ రాలీ, పాదయాత్ర అని ఇలా అన్ని కూడా పార్టీని ముందుకు తీసుకువెళ్లడం కోసమే..,

**శతఘ్నిన్యూస్:** వైసీపీ అల్లుడు, తెలుగు దేశం తమ్ముడు వీటిపై మీ కామెంట్స్ ?

**డాక్టర్ శ్రీధర్ :** రెండు కరెక్ట్ ఏ, కానీ అల్లుడు అయినంత మాత్రాన వైసీపీ కి ఎప్పుడూ సపోర్ట్ చేయలేదు.తమ్ముడు అయినంత మాత్రాన టీడీపీకి ఎప్పుడూ సపోర్ట్ చేయలేదు. 2009 లో ప్రజా రాజ్యానికి చేశాను, 2019 లో కూడా జనసేనకే ఓట్ వేశాను, రాజమండ్రీ లో కూడా ఎలక్షన్ క్యాంపెయిన్ డాక్టర్స్ తరుపున అవేర్నెస్ సృష్టించడం, అలాగే 2019 తర్వాత ఇంకా చెప్పాలంటే ప్రత్యేక్ష రాజకీయ పరిణామాలతో ప్రత్యేకంగా మా అమ్మగారు ద్వారా పంచాయితీ ఎలక్షన్ లో జరిగిన సంఘటన కలెక్టర్ గారి వరకు వెళ్ళడం అప్పుడు కూడా టీడీపీ అని మబ్బు రాతలు రాస్తూ సర్క్యులేట్ చేయడం వంటివి ఎన్నో చేసిన ఆ తర్వాత జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్ ఎంపీటీసీ ఎలక్షన్ కి , అదే సమయంలో వైసీపీ నుంచి పిఠాపురం టౌన్ మునిసిపల్ ఛైర్పర్సన్ గా మా అత్తయ్య గారు నిల్చున్న కూడా ముక్తకంఠంతో మా ఊరందరితో జనసేనకు ఓట్లు వేయిపించడం జరిగింది.అది జనసేన పట్ల మరియు కళ్యాణ్ గారి పట్ల నాకున్న గౌరవం.

కొనసాగింపు తదుపరి పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 20 జనవరి 2023







**శతఘ్ని న్యూస్:** నియోజకవర్గంలో ఇంఛార్జ్ తో సమన్వయం లేదు అనే కామెంట్ కి మీ సమాధానం ?

**డాక్టర్ శ్రీధర్ :** ప్రతీ కార్యక్రమానికి కూడా నేను ఇంఛార్జ్ గారికి ఫోన్ చేస్తాను ఎందుకంటే ఇంఛార్జ్ అనేది కళ్యాణ్ గారు ఇచ్చిన పదవి ఆమెకు ఫస్ట్ ఇన్వాం చేశాకే అందరికీ ఇన్వామ్ చేస్తాం. అందరితో కలిసిపోవాలన్నదే నా ఉద్దేశం.ప్రతీ కార్యక్రమానికి వారిని, మరియు ముఖ్య నాయకులు అందరినీ కూడా పిలుస్తాం జిల్లా అధ్యక్షులను కూడా పిలుస్తాం...వారికి అదే సమయమున వేరొక ప్రోగ్రాం ఉండడమో లేక టైం కుదరకపోవడం అలా జరుగుతుండడం తప్ప ఎవరికీ ఏ విబేధాలు లేవు.

**శతఘ్ని న్యూస్:** మీరు మొదట్లో చేసేటప్పుడు అందరూ ఉండేవారు ఇప్పుడెందుకు ఉండట్లేదని కొంతమంది అడుగుతున్నారు దానికి మీ కామెంట్ ?

**డాక్టర్ శ్రీధర్ :** ఎక్కువ కార్యక్రమాలు చేస్తూ ఉన్నాం. ఏ రోజు కూడా చాలు అని అనుకోలేదు. ముఖ్యంగా జరిగే ప్రోగ్రామ్స్ కి , ప్రేస్మీట్ వాటికి వారిని పిలవడం జరుగుతంది కానీ వారి పర్సనల్ వర్క్స తో బిజీగా ఉండి వారు రాలేకపోతున్నారే కానీ మరేమీ కాదు.ఇప్పుడెలా ఉందంటే నా పరిస్తితి పేషంట్స్ ని opd చేయలేకపోతే ఎలా అయితే నిద్రపోనో అలాగే ఇప్పుడు నియోజవర్గం లో ఎదొక జనసేన ఆక్టివిటీ చేయకపోతే నిద్రపట్టడం లేదు అంటే నమ్మండి...అందరితోనూ ఎప్పుడూ మాట్లాడుతూ ఉంటాను.



**శతఘ్ని న్యూస్:** డాక్టర్ గారు వచ్చాక నియోజకవర్గం ఊపందుకుంది అని కొందరు, ఇన్ని సేవా కార్యక్రమాలు, ఇన్ని పోరాటాలు అతి తక్కువ సమయంలో ఎక్కువ కార్యక్రమాలు చేస్తూ ఉంటున్నారు పిఠాపురం సీట్ ఏమైనా ఆశిస్తున్నారా? అని మరికొందరు... సీట్ కోసం try చేస్తున్నారు అందుకే ఇదంతా అని..ఒకవేళ సీట్ రాకుంటే మళ్ళీ వెనుదిరిగి వెళ్ళిపోతారు అని అలాగే ఇంకో కామెంట్ కూడా వినిపిస్తోంది.ఇందులో నిజానిజాలు ఎంత ?

**డాక్టర్ శ్రీధర్ :** నేను basically Doctor ని నాకు నా opds చూసుకుంటూ ఉంటే చాలు నా సంపాదన నేను సంపాదించుకోగలను. కానీ చెప్పానుగా బలహీనపడుతున్న దశలో నియోజవర్గం ఉందని 2019 లా మళ్ళీ రిపీట్ కాకూడదు అని చదువుకున్న, మంచి డాక్టర్ అయిన డాక్టర్ బాబు పవన్ కళ్యాణ్ గారి వెంట నడుస్తున్నాడంట అని నన్ను చూసి ఇంకో కొంతమంది బయటకు వచ్చి జనసేనతో అడుగులు వేస్తారు తద్వారా పార్టీ బలపడుతుందని నమ్మి నా కార్యక్రమాలు పేషంట్స్ నీ చూసుకుంటూ చేస్తున్నాం. నేను సీట్ కోసం రాలేదు పవన్ కళ్యాణ్ గారిని సీఎం గా కూర్చోపెట్టాలనే ఉద్దేశంతోనే నా ఈ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను.మాకైతే జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నందు పోటీచేయాలని మా అభిలాష జనసైనికుల మరియు నియోజవర్గ ప్రజల అభిలాష కూడా.దానికోసం ఎంతవరకు అయినా కష్టపడతాం ఆయనకు తోడుగా నిలుస్తాం.కళ్యాణ్ గారు పిఠాపురానికి రాని పక్షంలో కళ్యాణ్ గారు సీట్ ఎవరికీ ఇచ్చి మీరు వాళ్ళకి మీ సపోర్ట్ నీ ఇవ్వండి అంటే వాళ్ళకి మేము మా సపోర్ట్ నీ అందించడానికి రెఢీ అయ్యే వచ్చాం జనసేనకు.అధినాయకుడు చెప్పిన మాటను తప్పకుండా పాటిస్తాం.



**శతఘ్ని న్యూస్:** త్వరలో పవన్ కళ్యాణ్ యాత్ర ప్రారంభం కాబోతుంది దాని ప్రభావం ఎలా ఉండబోతోందని మీ అభిప్రాయం?

**డాక్టర్ శ్రీధర్ :** చాలా ఆసక్తికరంగా ఉంటుంది. వైజాగ్ మరియు శ్రీకాకుళం నందు జరిగినదాని కన్నా పెద్ద సక్సెస్ అవుతంది అని దృఢంగా నమ్ముతున్నాము.ఈ యాత్ర సక్సెస్ అవ్వాలని మొట్టమొదటిగా ఆ దేవదేవుని సన్నిధికి పాదయాత్రతో వెళ్ళాం మాకే జనసైనికులు నీరాజనాలు పట్టారు ఇంక వచ్చే ఆ జనసేనుడిని ఎవరైనా అపగలరంటారా? అంతా శుభమే జరుగుతుంది. పెద్ద సక్సెస్ అవుతుందండి.

**శతఘ్ని న్యూస్:** జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? మీడియా సపోర్ట్ లేకపోయినా మీరు గ్రామస్థాయి వరకు వెళ్ళగలుగుతున్నారా?

**డాక్టర్ శ్రీధర్ :** మనం వెళ్లే మార్గం కరెక్ట్ అయితే శక్తులన్నీ కలిపి మనకి సపోర్ట్ చేస్తాయి అన్నది నిజమే అనిపిస్తుంటుంది. నేను వచ్చినప్పుడు ఒక్కడినే కానీ జనసేన అన్నది ఒక కుటుంబంగా వెళ్తుంది ప్రతీ కార్యక్రమాలను లోకల్ మీడియా చాలా సపోర్ట్ నీ ఇచ్చి అందరికీ చేరేలా సహకారం అందిస్తుంది.



**శతఘ్ని న్యూస్:** 2024 లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందని మీరు అనుకుంటున్నారు?

**డాక్టర్ శ్రీధర్ :** నియోజవర్గం తరుపున నేను కచ్చితంగా చెప్పగలను ఈ సారి పిఠాపురం జనసేన జెండా కచ్చితంగా రెపరెపలాడుతుంది.

**శతఘ్ని న్యూస్:** శతఘ్నిన్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

**డాక్టర్ శ్రీధర్ :** I am very impressed with శతఘ్ని న్యూస్. ఎందుకంటే మనకంటూ ఒక పేపర్ ఉండాలి, మనకంటూ ఒక మీడియా ఉండాలని అనుకుంటుంది . శతఘ్ని న్యూస్ నీ పార్టీ స్తాపించలేదు పార్టీలో ఉన్న జనసైనికులు స్థాపించారు .మనసా వాచా కర్మణా వాళ్ళు అంతా జనసేనను ప్రమోట్ చేయడం, నాకులాంటి కొత్తగా వచ్చిన వాళ్ళని కూడా ఎటువంటిది ఆశించకుండా ఉండడం చూసుకుంటే చాలా హర్షించతగ్గ విషయం. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతీ కార్యక్రమాన్ని కూడా హైలీ సర్క్యులేటింగ్ డిజిటల్ పేపర్ గా అద్భుతంగా రాణిస్తుంది.శతఘ్ని న్యూస్ టీమ్ మొత్తంకి ప్రత్యేకంగా నా అభినందనలు.

**శతఘ్ని న్యూస్:** పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం?

**డాక్టర్ శ్రీధర్ :** అందరికీ కూడా మనం రాజకీయాలన్నది ఎదో ఒక రోజు ఎలక్షన్ తో పోయేది ఆ ఒక్క రోజు నువ్వు తీసుకునే నిర్ణయం 5 సంవత్సరాల నీ జీవితాన్ని నిర్ణయిస్తాది నిజానికి మనము అయిదు సంవ్సరాలేగా అని అనుకోవడానికి కూడా లేదు.గాడిద ఎక్కి పది నిమిషాలే కారణమవుతుంది కానీ అది చేసిన విధ్వంసం ఆ కార్ నాశనానికే కారణం అవుతుంది. మనము చూసాము గత ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అని వచ్చాడు పోనీలే కదా ఒక్క ఛాన్స్ ఏ కదా అని ఇస్తే మొత్తం రాష్ట్రాన్నే అతలాకుతలం చేసి నాశనం చేసేశాడు.ఇటువంటి పరిస్థితుల్లో రాబోయే కాలంలో నెక్స్ట ముఖ్యమంత్రి గా కళ్యాణ్ గారు వచ్చినప్పుడు కూడా మొదటి రెండు సంవత్సరాలు కూడా కళ్యాణ్ గారు చాలా స్ట్రగుల్ అవ్వాల్సిన పరిస్తితి కూడా ఉంటుంది. ఫస్ట్ వీళ్ళు చేసిన damages ని రికవర్ చేసుకుంటూ మనం మళ్ళీ కొత్తగా బిల్డ్ చేసుకోవాల్సిన పరిస్తితి అయితే ఉంది.కనుక ఓట్ వేసే ముందు నా నాయకుడు చెప్పాడనో లేదంటే నాకు 100రూపాయలు ఇచ్చాడనో, 1000 రూపాయలు ఇచ్చాడనో కాకుండా వాళ్ళు ఇచ్చిన డబ్బుల్ని తీసుకోండి తప్పులేదు ఎందుకంటే ఈ పార్టీలన్నీ ఇచ్చేది కూడా మీ దగ్గర దొంగలించిన డబ్బులే కాబట్టి తీసుకోండి కానీ విటే వేసే ముందు మీ మనః సాక్షి ఎది చెబితే దానికి వేయండి రేపటి మీ పిల్లల భవిష్యత్తుకి ఎవరు వస్తే బాగుంటుందో అని ఆలోచించి ఆ ఓట్ ను వినియోగించుకోవాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ మీ Dr శ్రీధర్ పిల్లా..,

**శతఘ్ని న్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్ని న్యూస్ టీం తరపున ధన్యవాదములు శ్రీధర్ గారు. మరొకరితో జనసేనతో నా ప్రయాణంలో మళ్ళీ కలుద్దాం.**